# తూర్పుదిక్కున వెలుగురేకలు విచ్చుకుంటున్నాయి.

## ఆ వెలుగులో బెంగుళూరు నగరం అతి సుందరంగా నిద్రలేస్తోంది.

(సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్ నగరం పొలిమేరలలోకి ప్రవేశించింది. టూ సీటర్‌లో, రాజారాం ఒడిలో తలపెట్టుకుని నిద్రపోతున్న సునీత ఉలిక్కిపడి లేచి, సిగ్గుగా అటూ ఇటూ చూసింది.)

బస్సులో దాదాపు అందరూ అదే పరిస్థితిలో వున్నారు - నిద్రలో జోగుతూ. ఎవరూ తమని గమనించలేదని నిర్ధారించుకుని చిన్నగా నవ్వుకుంది.

యధాలాపంగా కిటికీలోంచి అటు చూసింది. పచ్చటి సిమెంటు పలకమీద, నలుపురంగులో రాసిన అక్షరాలేవో కన్పించాయి. దగ్గరికి రాగానే చదివింది. "బెంగళూరు ఉద్యాన నగర నిమగె సుస్వాగత బయసుత్తె" అని వుంది అక్కడ

"హుం! ఉద్యానాలు తప్ప ఇద్దరు మామూలు మనుషులు తలదాచుకునేందుకు ఇండ్లు మాత్రము లేవిక్కడ" అనుకుంది సునీత నిర్లిప్తంగా.

రాజారాం ఇంకా నిద్రలోనే వున్నాడు. బెంగళూరు చేరితే ఇద్దరికీ ఎడబాటు తప్పదనే భయంతో, రాత్రంతా భార్యతో కబుర్లు చెప్పటం, వీలయినప్పుడల్లా ఆమెని దగ్గరికి తీసుకోవటం చేస్తూ అతను నిద్రపోయిందే లేదు ఏ తెల్లవారుఝామునో కాస్త కునుకు పట్టిందేమో అలాగే కళ్ళు మూసుకుని వున్నాడు.


భుజంమీద తటి, "రాజా, లేవండి. బెంగళూరు వచ్చేశాం. మన సామానంతా సర్దుకోవద్దూ" అని భర్తకి మేలుకొలుపు పాడింది సునీత. "ఆహా. అప్పుడే వచ్చేసిందా మన మోస్ట్ బిలవెడ్ సిటీ" అని కళ్ళు నులుముకుంటూ లేచి, "ఎంతో బ్యూటిఫుల్‌గా వుందికదూ? వాతావరణం?" అన్నాడు.

"అవును" ముభావంగా అంది సునీత.

"ఏవిటోయ్ అప్పుడే అంతలా డీలా పడి పోయావేం? మూడు నెలలు ఓపిక పట్టు చాలు. మనకంటూ ఓ గూడులాంటి ఇలు ఏర్పరచకపోతే, నాతో మాట్లాడకు ఏం?"

ఇల్లు, ఇల్లు ఇంటికోసం చేస్తున్న ప్రయత్నము నాటిది కాదు. వాళ్ళిద్దరూ దాదాపు ఓ సంవత్సరంనుంచి అవస్త పడుతున్నారు. ఓ రెండుగదుల ఇంటిని అద్దెకి సంపాదించాలని. ఎప్పటికప్పుడు ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. పోనీ ఇన్నాళ్ళు పడిన తిప్పలే ఇంకొన్నిరోజులు పడలేమా అనుకోవటానికి, వుండివుండి మూన్నాళ్ళకితమే ఇద్దరూ పెళ్ళి చేసుకుని అనంతపూర్‌పోయి వొస్తున్నారు. భార్యాభర్తలయాక, విడివిడిగా వుండటమంటే ఎంత కష్టమో సునీతకి మూడు రోజులలో తెలిసి వచ్చింది.

# గూడు కోసం



ఓ. విజయలక్ష్మి

మూడు వారాల చక్కని ప్రేమ కథ

"భగవాన్ ఎలాగయినా మమ్మల్నిద్దరినీ ఒకే పంచన చేర్చు" అని మనసులోనే నమస్కరించుకుంది సునీత.

ఇంతలో బస్టాండులో ఆగింది బస్సు. సునీత సూట్‌కేస్. బుట్ట. ఓ ఆటోలో తన బ్రీఫ్‌కేస్ మరొకదాన్లో పడేశాడు రాజారాం.

ఏదో అడగాలని ప్రయత్నిస్తోంది సునీత.

"మరి సాయంత్రం...." ఆగిపోతోంది.

మిగిలిన మాటల అర్థం రాజారాంకి తెలుసు. "సారీ సోనీ; మూడురోజుల సెలవుకే గుర్రుగా వుంటాడు మా మేనేజరు. రేపుమాత్రం తప్పకుండా వస్తాను. శివాజీనగర్ బస్టాండుకి. అయిదు గంటలకి. ఓకే." అని వెళ్ళిపోయాడు.

## 2

హాస్టల్ ముందాగింది ఆటో. రెండో అంతస్థులో వున్న తన గదికి చేరింది సునీత లగేజితో. సూటుకేసు, బుట్ట కింద పెట్టి, "అమ్మయ్య." అని ఓ క్షణంపాటు మెట్లెక్కిన ఆయాసాన్ని తీర్చుకుని తలుపు తట్టూ బైటు చూసుకుంది.

"ఇంకా ఏడున్నరే ఇదిప్పుడే లేచుంటుందా?" అనుకుంది రూమ్‌మేటు, ఇందిర గురించి.

నిద్రకళ్ళతో తలుపు తెరిచిన ఇందిర, "హల్లో నువ్వా సునీ. నవ వధువుకి సుస్వాగతం" అంది చిరునవ్వుతో.

సూట్‌కేస్ తెరచి తన బట్టలవీ సర్దుకుంటోంది సునీత. ఇందిర ముఖం కడుక్కుని వచ్చి, సునీత బుట్టలో వున్న పళ్ళలో మంచి మామిడి పండొకటి ఏరుకుని తినటం మొదలు పెట్టింది.

"అవునోయ్ ఇవాళ ఆదివారమేగా.

అన్నీ కుదిరి ఆశ్రయం కుదరని పడుచుజంట గుండె గుసగుసలు

అప్పుడు సరిగ్గా త్తొచ్చేశారేం. ఇవాళ ఈ... వుండకపోయేరా మీవూళ్లో."

"సరిసరి. ఆదివారం నాకు మాత్రమే కదే. ఆయన కన్ని వారాలు ఒకటే. మూడు రోజులు సెలవుతీసుకున్నారు. అది కాస్తా అయిపోయింది."

"అవునవును, మర్చేపోయా. మీవారు పనిచేసేచోట ఆదివారమే ముఖ్యం కదూ?"


రాజారాం సిటీలో బాగా పేరున్న హోటల్సులో ఒకటయిన "హోటల్ సుజాత"లో ఎసిస్టెంటు మేనేజర్‌గా చేస్తున్నాడు. ఆ హోటల్లో భోజనం, కాఫీ, టిఫిన్లతో బాటు గదులు కూడా దొరుకుతాయి. పేరుకు మాత్రం ఎసిస్టెంట్ మేనేజర్ అని గొప్పేగానీ. అతను చేసేది క్లర్క్ కమ్ టైపిస్టు పని. అంతే.

రాజారాం హోటల్ మానేజ్‌మెంట్ డిప్లొమా పేసయాడు. అది పుచ్చుకుని ఎన్నోచోట్ల ప్రయత్నించాడు. ఆఖరు కిక్కడ దొరికింది వుద్యోగం అయితే ఉద్యోగంలో చేరిన మొదటిరోజున "నీకీ డిప్లొమా వున్న విషయం మరిచిపోయ్. నేను చెప్పినట్లుగా పని చేసుకుపో. పైకొస్తావు. ఎందుకొచ్చిన డిప్లొమాలన్నీ ఇవి- నాలుక గీసుకోవటానికే. ప్రాక్టికల్ నాలెడ్జి కావాలి తెలుసా" అని హెచ్చరించాడు మేనేజరు.

ఆ మాట లెప్పుడూ మర్చిపోలేడు రాజారాం. మరిచి ప్రవర్తించిన రోజా వుద్యోగంకూడా కరవవుతుందని అతనికి తెలుసు.

## 3

ఇందిర ఎవరో కొలీగ్స్‌తో కలిసి మాట్నీకి వెళ్ళింది. సునీత ఒక్కర్తే గదిలో మిగిలిపోయింది. పడకమీద పడుకుని. గదినంతా అయోమయంగా చూసింది. అదొక చిన్న ట్రంకుపెట్టెలాంటి గది. అటువంటివే ఓ యాభై వున్నాయి. ఆ రెండంతస్తుల వర్కింగ్ విమెన్స్ హాస్టల్లో. అది ఒక ప్రయివేట్ మానేజ్‌మెంటులో నడుస్తోంది. హాస్టల్ వార్డన్ ఓ యాభై ఏళ్ళావిడ. చాలా గట్టిది. ఆవిడ పెట్టిన రూల్సు అన్నీ అందరూ విధిగా పాటించాల్సిందే. ఎవరయినా ఏదయినా తప్పుగా ప్రవర్తించిన తక్షణమే గదిలోంచి తరిమేస్తుంది. భోజనం కూడా బాగానే వుంటుంది. కానీ ఛార్జెస్ మాత్రం కొంచెమెక్కువే. గది అద్దె భోజనానికిగాను రు. 250 తీసుకుంటారు. అయితే, ఆ హాస్టల్‌లో ఆడపిల్లలకి సెక్యూరిటీ ఎక్కువని మంచి పేరుంది, అందుకనే కాస్త ఎక్కువనిపిం





[illegible] సునీత. ఇందిర సునీత కాలేజిలో క్లాస్ మేట్లు. సునీతకి కంటోన్మెంట్ కి దగ్గర్లో వున్న ఓ స్కూల్లో టీచర్ గా పోస్ట్ వచ్చే సరికి ముందే, ఇందిర ఇక్కడ ఉద్యోగం చేసుకుంటోంది.

సునీతకి స్కూల్లో అయిదువందలిస్తారు హాస్టల్ కి కట్టి, ఓ వంద పైన తన ఖర్చుకి వుంచుకుని, మిగిలినది నెలనెలా తప్పక ఇంటికి పంపుతుంటుంది. ఇంట్లో అన్నయ్య, వదినె, తమ్ముడు, అన్నయ్య పిల్లలు ఇద్దరున్నారు. సంసారం పెద్దది. సంపాదించే అన్నయ్యది చిన్న ఉద్యోగం. కనీసం తమ్ముడు పైకొచ్చేదాకా అయినా తను కుటుంబానికి సహాయం చెయ్యటం తన విధి అనుకుంటోంది సునీత.

[illegible] సంవత్సర కాలంలో తమ స్నేహం తలుచుకుంటే ఆశ్చర్యం వేసింది పున్న. పూరాదిలి ధైర్యం చేసి ఉద్యోగ నిమిత్తమిలా రావటమే చిత్రమవుతే తన భాష కూడా మాట్లాడని ఈ సిటీలో ఆంధ్రుడయిన రాజారాంతో స్నేహం కలవటం, అది పెళ్ళికి దారితీయటం, ఇంకా చిత్రమనిపిస్తుంది. ఆ మాటే సునీత వనె జోక్ గా అన్నదికూడా.

"మొత్తానికి గట్టిదానివే సునీ నువ్వు. చెప్పినా వినకుండా అంతదూరం. మొదటిసారిగా సిటీకి వెళుతోంది ఉద్యోగం చేస్తానని. రెండ్రోజులకే భయపడి పారిగెత్తి రాదూ ! అనుకున్న మా భయాలన్నీ అబద్ధంచేసి సంపాదనపరురాలివయావు. వరుణ్ణి వెతుక్కుని ఒక ఇంటిదాని




వయ్యావు. మీ అన్నయ్య భారాన్ని తగ్గించావు అని.

మొదటిసారి రాజారాంతో తనకి పరిచయమయిన రోజు గుర్తొచ్చింది సునీతకి.

## 4

శివాజీనగర్ బస్టాండుకు పక్కనున్న సందులో ఓ చిన్న హోటలుంది స్కూలు విడిచి బస్టాండుకు వచ్చాక అప్పుడప్పుడు ఆ హోటలో కాఫీ తాగుతుంది సునీత. ఆహోటల్లో ఓ సర్వర్ తెలుగువాడున్నాడు.



సునీత వెళ్ళగానే ఆ సర్వరే వస్తాడు "ఏం కావాలమ్మా?" అంటూ. ఒక విధంగా అతనివల్లనే సునీత, రాజారాం కలవటం జరిగింది.

ఎప్పటిలాగా తను మామూలుగా కూచునే మూల టేబిలు దగ్గరికి వెళ్ళబోయింది. అక్కడొక కుర్చీలో ఒకతను కూచుని కాఫీ తాగుతున్నాడు. తనువెళ్ళి అతని కెదురుగా తన మామూలు స్థలంలో కూచోవటమా, మరో చోటికి వెళ్ళాలా అని తటపటాయించింది.

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

**శ్లో॥ యథాకందుక పాతేనో। త్పతత్యార్య: పతన్నపి।**
**తథాత్వ నార్య: పతతి। మృత్పిండ పతనం యథా॥**

బంతిని నేలకేసి కొడితే తిరిగి పైకి ఎగురుతుంది. అట్లాగే కార్యసాధకుడు ఓడిపోయినా ఉత్సాహాన్ని పుంజుకుని గెలుపును సాధిస్తాడు. పతనమై మళ్ళీ లేవలేక మట్టిముద్దలా వుండేవాడు అల్పుడు.

అంతలో అతని దగ్గర్నించి బిల్ తీసుకుని వెళ్ళబోతున్న సర్వర్ సునీతని చూసి "రండమ్మా ఇటు. ఫరవాలేదు. మన తెలుగాయనే. రాజారాంగారని అప్పుడప్పుడొస్తుంటారు" అని పిలిచేసరికి వెళ్ళకూడాకపోతే బావుండదని వెళ్ళింది.

అతను నిలుచున్న ఒక క్షణంలోనే తనకు తెలీకుండానే అతని వైపు పరీక్షగా చూసింది.

అతను తెల్లటి పాంటు, తెలుపు నలుపు చారలున్న బుష్షర్టు వేసుకుని వున్నాడు. పక్కగా పాపిట తీసి నీట్‌గా క్రాపు దువ్వుకొని వున్నాడు. అతని ముఖానికి కాస్త పెద్దవిగా అన్పించే మీసాలు. చిన్నదిగా కన్పించే కళ్ళజోడు పెట్టుకున్నాడు.

"ఈ సిటీలో పెద్ద మీసాలు ఫేషను కాబోలు" అనుకుంది.

"అబ్బ. తెలుగు మాట్లాడే వాళ్ళని చూస్తే ప్రాణం లేచివస్తుందండి ఉదయం లేచింది మొదలు రాత్రిదాకా "ఏన్నీ. ఏనప్పా" అని విసుగెత్తిపోతుందండి. అన్నట్లు నన్ను పరిచయం చేసుకోలేదు కదూ? నా పేరు రాజారాం. "హోటల్ సుజాత"లో ఎసిస్టెంటు మేనేజర్ పదవి వెలిగిస్తున్నా లెండి....అంతపెద్ద హోటల్లో పనిచేస్తున్న వాణ్ణి ఇంత చిన్న మూల హోటల్లో తీరిగ్గా కూచున్నానేమిటాఅని ఆశ్చర్యపోతున్నారుకదూ?

"ఏంవిటో మా హోటల్లో కూర్చుని తింటున్నా. ఆఫీసుపని చేస్తున్నట్లే వుంటుంది. కానీ ఫ్రీగా రిలాక్స్ అయినట్లుండదు. అందుకని ఎప్పుడో అర్జెంట్ అయితే తప్ప. మా రెస్టారెంట్ సెక్షన్‌కి వెళ్ళను."

చంపకి చేయి ఆనించుకుని అతనివైపే చూస్తూ అతను చెప్పేది వింటోంది సునీత.

ఇంతలో సర్వర్ వచ్చి "ఏం తెమ్మంటారు సార్" అని రాజారాంని పలుకరించడంతో తేరుకొని తన చూపు మరల్చుకుంది

"మంచి స్వీటు వుంటే రెండు తీసుకురా బోయ్" అని అతనికి చెప్పి ఇటు తిరిగాడు రాజారాం.

"ఇప్పుడు చెప్పండి. మీ పేరు అదీ...."

ఇంకా పరిచయమయినా సరిగ్గా కాకముందే అతను తనతో అంత ఫ్రీగా మాట్లాడేయటం ఆశ్చర్యాన్ని కలిగించింది సునీతకి. అతను స్వీట్సు ఆర్డర్ చెయ్యటం, ఆ చనువూ కాస్త భయాన్ని కూడా కలిగించింది.

మొదటినించీ చిన్న వూళ్లో పెరగటం వల్లనేమో. మగపిల్లలతో తిరగటం, బాయ్ ఫ్రెండ్సు లాంటివి తనకి తెలీవు. ఎంత ధైర్యంగలదయినా, ఒంటరిగా సిటీలో ఉద్యోగం చేస్తున్నా. కొత్త వ్యక్తితో పరిచయమంటే భయం.

"ఛ! ఏవిటింతగా భయపడున్నాను. మగవారిలో మాత్రం స్త్రీని గౌరవించి. స్నేహం చేయగల వారుండరా?" అని తనలోతానే సమర్థించుకుంది.

"బాబోయ్ మీ పేరు చెప్పండీ అంటే అంత ఆలోచనలో పడ్డారేమిటి. కొంపదీసి నా వాగుడికి భయపడిపోతున్నారా యేం?"

"అబ్బే అదేం కాదు. మరి నా పేరు సునీత. సెంట్ మేరీస్ హైస్కూల్లో సైన్సు ఎసిస్టెంట్‌గా చేస్తున్నాను"

"చూడండి. మొదటి పరిచయంలోనే వీడేమిట్రా ఇంత ఛాటర్ బాక్స్‌లా వాగుతున్నాడే అనుకోకండి. ఏదో తెలుగువారు కదా అని ప్రాణం లేచొచ్చి ఆ అభిమానంతో మాట్లాడుతున్నానంతే. నిజంగా ఇలా ఆడపిల్లలతో అతిగా మాట్లాడే అలవాటేం లేదు నాకు" తల వంచుకుని చెబుతున్న అతని మాటలకి చిన్నగా నవ్వింది సునీత

ఆ నవ్వుతో అతనికి ధైర్యం వచ్చింది

"మీ వూరేది? ఇక్కడ ఎలా వుంటున్నారు. ఇవన్నీ నేనిప్పుడడగను. అడిగితే అతి చనువు అనుకుంటారు మీరు. నిదానంగా, మీతో అయిన పరిచయం స్నేహానికి దారితీయగల అదృష్టమే వుంటే ఇంకోసారి మీ గురించంతా తెలుసుకోలేకపోను" సునీత కళ్ళలోకి సూటిగా చూస్తూ అన్నాడు.

చిత్రంగా అతనలా చూస్తోన్నా సునీతకేం కోపం రాలేదు. ఆ పరిచయం అలా ఏ ముహూర్తంలో అయిందో కాని, అలా అలా ఆమె కళ్ళలోకి చూస్తూ అతను చెప్పే కబుర్లతో. ఆమె చిరునవ్వులతో ఎన్నో సాయంకాలాలు గడిచాయి.

## 5

మొదటి పరిచయమయిన మూడోరోజు కాబోలు, ఎంతో ఆలోచించిన మీదట అతను ఆ హోటల్లోగాని కనిపిస్తాడేమో చూద్దామని వెళ్ళింది.

"ఏవిటిది. అతనెవరో నేనెవరో- పరిచయం పరిచయంతోనే సరి ఎవరో ఏమిటో తెలుసుకోకుండా స్నేహంకోసం పాకులాట్టం మంచిదేనా.' అనే ఆలోచన రాకపోలేదు సునీతకి.


ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతుల మీద భవనం, వ్యాపారం. షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రతించండి. ఫోన్ : 395126

SUPREME CORPORATION (BANKERS)
F-15 "EVEREST" 7th Floor, Near Famous cine laboratory
Tredeo Road, BOMBAY-400 034

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో

అయినా మనసు లాగుతున్నట్లయి, అసంకల్పితంగనే రెండోసారి అతన్ని చూడబోయింది.

అతనదే సీటులో ఆ టేబుల్ దగ్గిరే కూచుని వున్నాడు.

ఆవాళలాగే లేచి నిలుచుని "రండి రండి. ఇలా కూచోండి" అన్నాడు ఎదురుగావచ్చి కూచోగానే టేబిలుమీదుగ కాస్త ముందుకు వంగి, "నాకు తెలుసు మీరొస్తారని........ మీరు ఇవాళొచ్చారు నా కోసం నేను నిన్న మొన్నకూడా ఈ టయిముకి ఇలాగే మీకోసమొచ్చి. నాలుగు కాఫీలు తాగి వెళ్ళేను." అన్నాడు మెల్లిగా ఎవరికీ విన్పించనట్లుగా.

అతనలా వంగి చెబుతోంటే, ఆ ముఖానికి ఆ మీసాలు కాస్త పెద్దగా వున్నాయని మరోసారి అనుకుంది సునీత.

"ఓహో. మీరొచ్చినంత మాత్రాన నేను మీ కోసం రావాలనే గ్యారంటీ ఏమిటి?" అన్నది ఉడికిస్తున్నట్లుగా.

"మీ వస్తువొకటి నాదగ్గరుండి పోయిందిగా? దానికోసమయినా రారూ?"

గుండె జలుమంది సునీతకి. అతనింకా ఏం మాట్లాడబోతాడోనని భయమేసింది? ఆమె మనసు స్వాధీనంలో లేకుండా పోతోంది.

"ఏ.విటి? ఏమి మరచిపోయాను?" అన్నది ఆదుర్దాగా.

అతను నింపాదిగా చొక్కా జేబులోంచి చిన్న కర్చీఫు ఒకటి బయటకి తీసి ఆమె కందించాడు.

అతనలా ఇస్తోంటే ఎందుకో చాలా నిరుత్సాహమనిపించింది ఆమెకి.

"మరేబెంగ పెట్టుకోవద్దు. అందులో దాచియిచ్చిన మీమనసునాదగ్గర భద్రంగా వుంది. ఇదుగో ఇక్కడ" అంటూ గుండెల వయిపు చూపాడు రాజారాం—— ఆమె మనసులో ఆలోచనల్ని చదివేస్తున్న వాడిలా.

సిగ్గుతో తలకిందికి వాల్చేసింది సునీత. ఏం మాట్లాడాలో అతనికెలా తన మనసులో భావాలు చెప్పాలో ఆమెకి ఆ క్షణంలో తోచలేదు. ఒకే ఒక్కరోజు పరిచయంతో అతను తనకెందుకంత ఆత్మీయుడిలా కనిపిస్తున్నాడో ఆమెకంతు పటలేదు. తన మనసు, శరీరమూ దూది పింజలా తేలిపోతున్నట్లుగా వుంది సునీతకి.

రాజారాంకి తల్లిదండ్రులు, స్వంత వాళ్ళు అంటూ ఎవరూ లేరు. వాళ్ళ నాన్న గారి స్నేహితుడొకాయన సాయంచేస్తే చదువుకుని పైకొచ్చాడు. ఉద్యోగం చేసుకుంటూ తన బతుకు తాను బతుకుతున్నాడు.

హోటల్లో మూడొందలు జీతమిస్తారు. భోజనం అన్నీ ఫ్రీగా ఇస్తారు. ఇవీ అతన్ని గురించిన వివరాలు. ఆవేళ అతని నుండి సునీత విన్నది.

తన్ను గురించి తానూ చెప్పుకొన్నది.

"మీరే నయం. తోబుట్టువులయినా వున్నారు. నాకెవ్వరూ లేరు. ఏక్ హీ రాజా అని ఒక్కణ్ణే" అన్నాడు దిగులుగా నవ్వుతూ.

నిజానికి మొదటి పరిచయంలోనే రాజారాంని సునీత చాలా ఆకర్షించింది. అంతవరకూ పెళ్ళి, పిల్లలు అనే ఆలోచనే చేయనివాడు ఈ అమ్మాయి నెలాగయినా తనదాన్ని చేసుకోవాలనే నిర్ణయానికొచ్చేడు. అయితే ఎంతాలోచించినా ఆ అమ్మాయిలో తననంతగా ఆకర్షించిందేమిటో మాత్రం అంతుపటలేదు.

ఆమెతో ఎలాగయినా స్నేహం పెంచుకోవా లనుకున్నా. అందుకు మొదట తనని గురించామె ఏమనుకుంటూందో తనకి తెలియాలి. అయితే ఆమె ఆడపిల్ల ఏదీ మాటల్లో చెప్పదు. తనే బాగా పరిశీలించి తెలుసుకోవాలి.

(ఇంకా వుంది)



గమనిక: పై మా రిజిష్టర్ ట్రేడుమార్క్ హోజైరీ ప్రొడక్ట్స్ ఎవ్వరైన కాపీ చేసిన చట్టరీత్యా చర్య తీసుకోబడును
ASSOCIATED